దొరఁగె రిపుకోటి నీచెరా బిరుదు కోటి
రాయరఘునాథ పంచనా ప్రభుకిరీటి.

సీ. సమరాన శాత్రవసమితిశిరోజముల్
గసకస ఘాసమ్ముకరణి నమలి
కదనాన విమతులకండలు గుండెలు
ఝుళీఝుళీ కబళమ్ముసరణి మెసఁగి
ప్రధనాన మార్తురప్రక్కలు డొక్కలు
కరకర ఖాణంబుపగిది మెక్కి
బవరానఁ బరరాజవరులరక్తంబులు
గళగళ జలములగతిని గ్రోలి

గీ. మొట్టి మర్దించి చుట్టుక మెదలనీక
గొట్టి గోరింప రణమున గుండె లవిసి
తొరఁగె రిపుకోటి నీచెరా బిరుదు కోటి
రాయరఘునాథ పంచన ప్రభుకిరీటి!

సీ. గర్వాంధపరిపంథిగంధసింధురముల
కొమ్ముకత్తుల మొనల్ కొట్టి కొట్టి
చెనఁటిదుర్వేదాళ్ల శిరముల గొగ్గిల
గొలుసులు పీడంగఁ గూల్చి కూల్చి
మూర్ఖారివీరులౌ మసలమానులమోము
ముక్కుదూలము లూడ మోఁది మోఁది
ఘోరవజీమోటుజీరాలయుంగరాల్
చెదరి ఝల్లన రాలఁ జెండి చెండి

గీ. చీటి తూలుచు ఖురములఁ జించి చించి
పేరెములు వార బారువ పెంట లగుచుఁ
దొరఁగె రిపుకోటి నీచెరా బిరుదు కోటి
రాయరఘునాథ పంచన ప్రభుకిరీటి.

7\. కవిసోముచేఁ జానఁగనునాయువాతని
కై యిచ్చె నీదయ యాచఘనుఁడు.

8\. వేఁటాఱుతునియల విసతులఁజెండాడె
నాజిలో నావెంద్ల యయ్యలయ్య.

9\. పోరిలో నసహాయశూరుఁడై తెగివెన్క
బ్రతికె సిద్ధయ తిక్కఁ బతులితముగ

10\. పట్టిసప్రవిదక్షభ్రుని ప్రేమచేఁ
జెన్నొందె శ్రీకోటసింగరాజు

11\. ఇలుచూఱయాచకాలికి దాతదాత
యై యిచ్చె నిట్టల హరిహరప్ప.

12 తనదుమీసముదీసి తాకట్టుగానుంచి
కొట్రెడ్డం బద్ధి కోర్కిఁ దీర్చె.

13\. గణపతిదేవునికరుణ పట్టుకపమణి
యపసంబొసంగె గుండార్యవరుఁడు.

14\. అష్టసహస్రంబు లర్థికిచ్చిసుకీర్తి
మహినిసంగసమంత్రి మాచఁడుంచె.

15\. కొనియెభాస్కరునిచేఁ బెనుఁగురామాయణం
బాహ్వధి సాహిణిమారమంత్రి.

16\. ఆంధ్రనైషధకావ్యమంది శ్రీనాథుచే
మామిడిసింగనామాత్యమౌళి.

17\. ఘనదానకర్ణుఁడైగండపెండెముదాల్చెఁ
గొఱవి యన్నామాత్యకుంజరుండు.

18\. పగతుఁజుట్టముటంచుఁ బల్కఁగా ధనమిచ్చి
చేపట్టెఁ బెమ్మయసింగరాజు.

19\. గురుజగత్త్రయదానగురుమూర్తియై మించె
నంపూరిభీమనగుండమంత్రి.

మ. విమలాంభోరుహపత్త్రజైత్త్రములుగాఁ బెంపారు నేత్రమ్ములన్
సమసీయంబగుకజ్జలం బునిచి రేఖాసౌష్ఠవం బొప్ప నా
సముతోఁ జేసినసిందురంబు నుదుటం గాన్పింపఁ బయ్యొంటయున్
యమునాశైలకయు దాఁటి పూఁపచను లొయ్యారంబు నూపన్ దుకా
ణముపై బొందిలి దోస్తు నిచ్చె ముఖచంద్రస్ఫూర్తి శోభిల్లఁగన్.

నీలాటిరేవున స్నానమునకై యరిగి యచ్చటనున్న నానావనితలఁ జూచి చెప్పిన పద్యములు—

ఉ. సీసపుముక్కునత్తు నవసీసపుమంగళసూత్ర మమ్మినన్
గాసుమరానికమ్మ లరకాసును గానివి పచ్చపూసలున్
మాసినచీర గట్టి యవమాన మెసంగఁగ నేఁడు రాఁగ నా
కాసలనాటివారికనకాంగిని జూచితి నీళ్లరేవునన్.

క. ప్రాజాఁగీ వాఁకోఁడలు
తా జాఱఁగ బిందె జారి దబ్బునఁబడియెన్
మైజాఱుకొంగు దడిసిన
బాజారే తిరిగి చూచి పక్కున నవ్వెన్.

శా. కాచ్చెం బింతయు లేనిహంసనడతోఁ బొల్పొందు లేనవ్వుతోఁ
బచ్చల్లాపినకుల్కుముంగరలతో బాగైనకెమ్మోవితో
నచ్చంబైనముసుంగువెట్టి చెలితో నామాటలే యాడుచున్
వచ్చెంబో కుచకుంభముల్ గదలఁగా వామాక్షి తా నీళ్లకున్.

ఉ. శ్రీకరభూషణంబులును సిబ్బెపుగుబ్బలు ముద్దుఁజెక్కులున్
గోకిలవంటిపల్కులును గొల్చినఁ జేఱలఁ గేరుకన్నులున్
బ్రాకటదేహకాంతియును బంగరుబొమ్మకు హెచ్చు వచ్చు నీ
చాకలవారిజవ్వనికి సాటికిరా రిఁకఁ దొంటిజవ్వనుల్.

క. నీలాటిరేవులోపల
వేలిమితోఁ దీర్చినట్టు మెఱసి నిలుచుచున్

సీ. మెత్తనై యున్న యాఠటాకుమీఁదఁ గాక
మంటమీఁదను జెల్లునే మంటివాఁడి
పీదలై యున్న సర్దార్ల మీఁదఁ గాక
కలదె క్రొవ్వాఁడి బాదుల్లఖానుమీఁద ?

పొనుగుపాటి వేంకటమంత్రి యనునియోగిమీఁద సూరకవి చెప్పిన పద్యములు —

క. ఘనకులమునఁ బొడమిన దు
ర్జనుజుం డిల నింద్యుఁడగు ఐనన మూర్ధ్వముఖం
బున వెడలి మంచిదగునా
విను మనహిత! పొన్గుపాటి వేంకటమంత్రీ !

క. కినుక మెయిఁ దన్నులాడఁగ
మొనకట్టిన సరెయె గుజ్జముజ్ గాడిదయుజ్
ఘనుఁ డల్పుఁడు సరి యగుదురె
విను మనహిత! పొన్గుపాటి వేంకటమంత్రీ !

క. సామజము చెఱకు మేసిన
దోమలు పదివేలు చేరి త్రోలం గలవా ?
గ్రామపతి తగవుదప్పిన
గ్రామములో నున్న వారు కా దనఁగలరా !

క. ఇత్తడి పుత్తడి యగునా ?
త్రొత్తది నగ లెన్నియిడిన దొరసా నగునా ?
యుత్తమములఁ డౌనా దొ
లత్తునఁ దాఁ దిరిగినను గులాము గులామే !

క. బలవంతుఁడు బలహీనుఁడు
పొలియఁడు రిదితప్ప? నల్లపూసలు ముత్యాల్

## వేసఁగిని మందమారుతము లేమి.

శా. ఆ కల్లాపదదేమొ నేఁడు పవనుం డాకాశవాపీతటా
శోకానేకవనాళిఁ గ్రుమ్మఱుచు నవ్వోప్పఁ డాఁగెనో; లేక గం
గాకల్లోలవతీప్రవాహముల నూఁగఁ బోయెనో; లేక కాం
తాకహ్లారకపోలపాళి కలనిద్రాసక్తుఁడై యుండెనో!

---

## పొగాకు.

ఇది పోర్చుగీసువారిచే మన దేశమునకు మూఁడువందల సంవత్సరములకు మున్ను కొనితేఁబడినది. అంతకుఁ బూర్వమిది చ్చుట లేదు.

సీ. దంతలాటీఘోరదంతిహర్యక్షంబు
కుష్ఠరోగాచలకులిశధార
పీనసాంధజభూరివైనతేయస్వామి
వాతాటవీదావవహ్నికీల
జలదోషహిమపూరచండార్కకరరోచి
బహుళకాసాంభోధిబాడబంబు
ఉరుతరాజీర్ణనగఁరుతరవ్యాఘ్రంబు
ముఖరోగనిఖిలజీమూతపవన

గీ. మనలగ వాత్రికు నెక్కాతి నఖిలజనుల
జీవరక్షాదివ్యసంజీవి వగుచుఁ
బ్రస్తుతింపంగ సకలదిక్పతులసభల
నూర్జితం బగునీరాక యోపొగాక!

సీ. అఁకొన్న మనుజుల కమృతంపుసేవయై
యుండుగా నీరాక యోపొగాక!

